బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం

తిమ్మాయిపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో గువ్వల అమల, స్థానిక మహిళలు

◆ జీబీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల

చారకొండ, నవంబర్ 24: బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని జీబీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాయిపల్లిలో విప్ గువ్వల బాలరాజుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలను అభివృద్ధి చేసింది సీఎం కేసీఆర్ అని చెప్పారు. మహిళా సంక్షేమం కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, వితంతువు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందిస్తూనే మహిళల రక్షణ కోసమే షీటీంలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రతి మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకంతో రూ.3వేలు భృతి అందిస్తున్నట్లు చెప్పారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చిన విప్ గువ్వల బాలరాజుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సర్పంచ్ మహేశ్, మాజీ సర్పంచ్ తిర్మల్లేశ్, నాయకులు కమలాకర్ రావు, జంతుక మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అమ్రాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అచ్చంపేట రూరల్ : హరీశ్‌యాదవ్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న శ్రీకాంత్ భీమా

అమ్రాబాద్/అచ్చంపేట రూరల్, నవంబర్ 24: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, యువకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ముసురు వర్షం కురుస్తున్నప్పటికీ అలాగే ముందుకుసాగారు. కారు గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఆరోగ్యబీమా, రేషన్ దుకాణాలలో సన్నబియ్యం, ప్రతి ఇంటికి 5లక్షల బీమా, రూ.400కే సిలిండర్ వంటి పథకాలు మనుకు అందుతాయని చెప్పారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. కాంగ్రెస్ చేస్తున్న దాడులను ఓటుతోనే తిప్పి కొట్టాలని ముచ్చటగా మూడోసారి గువ్వల బాలరాజును గెలిపించుకుందామని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ యువకుడు

అచ్చంపేట మండలం సింగారం గ్రామానికి చెందిన గెనమోని హరీశ్ యాదవ్ శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరగా రాష్ట్ర నాయకుడే శ్రీకాంత్ బీమా గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు సింగారం బీఆర్ఎస్ యువకులు రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ బీమాను కలిసి గ్రామంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగారం-చెన్నారం ఎంపీటీసీ వర్ధం నారమ్మా తిరుపతియాదవ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు గండికోట శేఖర్, నాయకులు మహ్మద్ హమీద్, వర్ధం ఆంజనేయులుయాదవ్, ఇంజమూరి రేణయ్య, ఉడుత ఆంజనయ్య, బొడ్డుపల్లి తిరుపతయ్య, కోట్ల మహేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే పల్లెలు సస్యశ్యామలం

జూపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న జైపాల్‌యాదవ్

చారకొండ, నవంబర్ 24: బీఆర్ఎస్ పాలనలోనే పల్లెలన్నీ సస్యశ్యామలంగా మారాయని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జూపల్లి, గోకారం, చంద్రాయన్‌పల్లి, జేపల్లి, శేరిఅప్పారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండె నిర్మలా విజేందర్‌గౌడ్, ఎంపీటీసీ గోపిడిశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు రవీందర్ రెడ్డి, సాయికుమార్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లాలుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు బాలేమియా, శేఖర్‌గౌడ్, పరుశరాం, జగపతి, బిక్షపతి, సత్తయ్యగౌడ్, భగవాన్, ఆంజనేయులు, తిరుపతయ్యచారి, రవి, శ్రీరాములు పాల్గొన్నారు.

గడపగడపకూ బీఆర్ఎస్

● ఇంటింటి ప్రచారంలో గులాబీ పార్టీ శ్రేణులు

అచ్చంపేటలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

అచ్చంపేట, నవంబర్ 24: అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పల్లెలు, తండాలలో గడప గడపకూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది గ్రామాల్లో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు బ్యాలెట్ నమునా చూపిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు. గల్లీలు, వాడలలో బీఆర్ఎస్‌నేతలు, కార్యకర్తలు పర్యటిస్తూ కారుగుర్తుపై ఓటు వేసేవిధంగా ఓటర్లకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు లింగాల మండలంలో పర్యటించారు. జిల్లా రైతు సమితి అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మెన్ నర్సింహ్మగౌడ్ అచ్చంపేట పట్టణంలో పర్యటించారు. ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు. క్యాడర్ ఎక్కడి కక్కడ పనిచేస్తూ ఎవరిగ్రామాల్లో వారు బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకునేందుకు కష్టపడుతున్నారు. అచ్చంపేటలోని అన్ని వార్డులలో కౌన్సిలర్లు విస్తృతంగా పర్యటిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలకు ప్రజలు మద్దతుగా నిలబడుతున్నారు. ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది.

మూడోసారి గువ్వలదే గెలుపు

అచ్చంపేట రూరల్, నవంబర్ 24: అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపు ను కోరుతూ శుక్రవారం మండలంలోని సిద్దాపూర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌భీమా, గువ్వల బాలరాజు తమ్ముడు గువ్వల రమేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి గిరిజన మహిళలు సంప్రదాయ గిరిజన నృత్యాలతో తప్పెట్ల చప్పుళ్లకు నృత్యాలు చేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ బీమా మాట్లాడుతూ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముచ్చటగా మూడవ సారి గెలిచి మంత్రి అవుతారన్నారు. అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ కృష్ణ నేరుగా బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు పై రాళ్లతో దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. పేదల పార్టీ కారు గుర్తుకు ఓటేసి మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేణయ్య, రాములు, శ్యాంసుందర్, సత్యంగౌడ్, కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.

సిద్దాపూర్‌లో మాట్లాడుతున్న శ్రీకాంత్

బల్మూరు: కొండనాగులలో గువ్వలకు మద్దతుగా ప్రచారం చేస్తున్న శ్రీకాంత్‌భీమా

గువ్వలకు ఓటేసి గెలిపించండి

వంగూరు, నవంబర్ 24: మన కష్టాలు తీరాలంటే మరోసారి ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఓటేసి గెలిపించాలని జిల్లా బీఆర్ఎస్ నేత, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలుయాదవ్ కోరారు. ప్రభుత్వ విప్ గువ్వలకు మద్దతుగా మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం జాజాల గ్రామంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి లాలుయాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో అంశాలను వారికి వివరించారు. రేషన్ ద్వారా సన్న బియ్యం అందించడంతో పాటు కుంట భూమి లేని రైతులకు సైతం రూ.5 లక్షల బీమా వర్తింప జేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ సైదులు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బాలస్వామి పాల్గొన్నారు.

గువ్వలను గెలిపించుకుందాం

పూర్యతండా ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ బోడ్యనాయక్

అచ్చంపేట రూరల్, నవంబర్ 24: అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం తన సొంత వాహనంలో బీఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి అచ్చంపేట, ఉప్పునుంతల మండలంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, బొమ్మనపల్లి సర్పంచ్ రాత్లావత్ బోడ్యనాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అచ్చంపేట మండలంలోని సింగారం, పెద్దతండా, ఎద్దుమిట్టతండా, గువ్వలోనిపల్లి,పిర్వాటానిప ల్లి, పెనిమిళ్ళ, పూర్యతండా, సీబీ తండాల్లో పర్యటించారు. కారు గుర్తుకు ఓటేసి గువ్వలను గెలిపించుకుందామని ఓటర్లను కోరారు.